తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
బుధవారం 11 జూన్ 2025 | పేజీలు : 08
Follow :



మెయిన్‌లో..

## ఇంటీరియల్ డెకరేషన్ పేరుతో కుచ్చుటోపి

ఈమధ్య హైదరాబాద్ లో ఇంటీరియల్ డెకరేషన్ కోసం చాలా ఇష్టపడుతున్నారు.వాళ్ల ఇష్టాలను ఆసరాగా చేసుకుని కొంతమంది కొన్ని కంపెనీలను ఏర్పాటు చేసుకొని ఇంటీరియల్ డెకరేషన్ చేయడానికి ముందుకు వస్తున్నారు.దీనికి ఇంటి ఓనర్ దగ్గర ఒప్పందం కుదుర్చుకుని ముందస్తుగా సగం డబ్బులు నుండి ఇంటీరియల్ డెకరేషన్ చేయడానికి తీసుకొని పని చేయకుండానే కంపెనీలు ఎత్తేస్తున్నారు.
హైదరాబాద్ సిటీ, జూన్ 10(జనంసాక్షి):

# విషం చిమ్ముతున్న మారియా

- పశువుల మాంసంతో ఆయిల్ ఉత్పత్తి గ్రామస్తుల ఆరోపణ
- దుర్గంధ పూరిత వాసనతో ప్రజల ఇక్కట్లు
- పరిశ్రమను మూసివేయాలని రోడ్డుపై బైఠాయించిన గ్రామస్తులు
- దోర్నాలలో ఉద్రిక్త పరిస్థితి
- వికారాబాద్ ఆర్‌డిఓ వాసు చంద్ర విచారణ

## పశువుల కళే బేరాలను తరలిస్తున్న లారీలను పట్టుకున్న గ్రామస్తులు

వికారాబాద్ జిల్లా బ్యూరో, జూన్ 10 (జనం సాక్షి):
దోర్నాల గ్రామంలోని మారియా పరిశ్రమ దుర్గంధంతో కూడిన విషపూరిత వాయువులను వెదజల్లడం, పశువుల కళేబరాలతో ఆయిల్ ఉత్పత్తి చేస్తూ ప్రజారోగ్యాన్ని పాడు చేస్తోందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈ పరిశ్రమ అక్రమంగా జంతు మాంసంతో ఆయిల్ తయారు చేసి మార్కెట్‌లోకి సరఫరా చేస్తోందని, దీని వల్ల వెలువడే కాలుష్యం స్థానికులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా ఈ పరిశ్రమ నుండి వెలువడే దుర్వాసనను భరించలేకపోతున్నామని, పరిశ్రమను శాశ్వతంగా మూసివేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. అధికారులు ఈ సమస్యను పట్టించుకోకపోవడంతో ఆగ్రహించిన స్థానికులు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. గ్రామస్తుల ఆందోళనలకు స్పందించిన అధికారులు తాత్కాలికంగా ఉత్పత్తిని నిలిపివేసినప్పటికీ, శాశ్వత చర్యలు తీసుకోకపోవడంతో ప్రజలు మరింత ఆందోళనకు దిగారు.

ఈ ఘటనపై వికారాబాద్ ఆర్‌డిఓ వాసు చంద్ర విచారణ జరుపుతున్నారు. పరిశ్రమను మూసివేయాలని, ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే కాలుష్యాన్ని అరికట్టాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తూ ఉద్యమానికి సిద్ధమయ్యారు.


మెయిన్‌లో..

## 28 దేవాలయాల్లో ఘనంగా బోనాల నిర్వహణ

- ఆషాడ మాస బోనాల నిర్వహణపై మంత్రుల సమీక్ష
- దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, హైదరాబాద్ ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాలు


మెయిన్‌లో..



## రూ.1.98 కోట్లతో నాలా రిటర్నింగ్ వాల్ నిర్మాణం

- శేషసాయి నగర్ కాలనీ, మల్లిఖార్జున నగర్ కాలనీలకు వరద ముంపు, ప్రమాదాల నుంచి విముక్తి
- అభివృద్ధి పనులను పరిశీలించిన కార్పొరేటర్ రజితాపరమేశ్వర్ రెడ్డి

లోపలి పేజీలో..


మెయిన్‌లో..

## మొక్కలు నాటి చెట్లను పెంచాలి

- ఐఏఎస్ అధికారి టికె శ్రీదేవి
- చిలుకూరిలో డ్రై రిసార్ట్స్ కలెక్షన్స్ సెంటర్ డిఆర్‌సిసి ప్రారంభోత్సవం

# రూ.1.98 కోట్లతో నాలా రిటర్నింగ్ వాల్ నిర్మాణం

- శేషసాయి నగర్ కాలనీ , మల్లిఖార్జున నగర్ కాలనీలకు వరద ముంపు, ప్రమాదాల నుంచి విముక్తి
- అభివృద్ధి పనులను పరిశీలించిన కార్పొరేటర్ రజితాపరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్ జూన్ 10 (జనంసాక్షి):** ఉప్పల్ డివిజన్‌లోని శేషసాయి నగర్ మల్లిఖార్జున నగర్ కాలనీలకు ముంపు నుంచి విముక్తి లభించేలా రిటర్నింగ్ వాల్ నిర్మాణం చేపట్టనున్నట్టుగా కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.రెండు కాలనీలకు ముంపు, ప్రమాదాల సమస్యల పరిష్కారా నికి రూ.1.98 కోట్లతో నాలాకు ఇరువైపులా రిటర్నింగ్ వాల్ నిర్మాణం చేపట్ట నున్నట్టుగా చెప్పారు. మంగళవారం కార్పొరేటర్ రజితాపరమేశ్వర్ రెడ్డి, ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి, మున్సిపల్ అధికారులతో కలిసి ఉప్పల్ లోని శేషసాయి నగర్ మల్లిఖార్జున నగర్ లలో విస్తృతంగా పర్యటించారు.కాలనీలలో జరుగుతున్న ఇతర అభివృద్ధి పనులను పరిశీలించారు. త్వరలోనే శేష సాయి నగర్ లో సీసీ రోడ్లు నిర్మాణం పనులను సైతం ప్రారంభం కానున్నట్టుగా చెప్పారు.ఈ కార్యక్రమంలో ఈ ఈ హరి లాల్ ,డిఈ ,వెనాల్ గౌడ్ ,మోదుగు మోహన్ రెడ్డి ,నర్సయ్య ,శ్రీనివాస్ రెడ్డి ,సత్తి రెడ్డి,గజ్జల్ల వెంకట్ రెడ్డి,భాస్కర్ రెడ్డి,సల్లా ప్రభాకర్ రెడ్డి,శివ శంకర్,రాకేష్ నాయక్,విప్లవ్ రెడ్డి,అచ్చన శ్రీనివాస్,పవన్ కుమార్,సందీప్ కుమార్,కె వెంకటేశ్వర్లు,బాల్ రెడ్డి,సోమ్ రెడ్డి,జగన్ రెడ్డి,జాల శ్రీనివాస్,సంపత్ రావు,బాసి రెడ్డి రంగారెడ్డి నాగేష్ గాలయ్య ఓబుల్ రెడ్డి కొండల్ రెడ్డి సంతోష్ నారాయణ రెడ్డి బ్రహ్మానందం అశోక్ గోపి నాయక్ శ్రీనివాస్ దీపక్తదితరులు పాల్గొన్నారు.

# బడిబాట కార్యక్రమంలో యువజన సంఘం నాయకులు

- బడిబాటలో దిర్సంపల్లి అబ్దుల్ కలాం యూత్




**దోమ జూన్ 10 (జనంసాక్షి):** దోమ మండలం దిర్సంపల్లి గ్రామంలో బడిబాట కార్యక్రమంలో ఏపీజే అబ్దుల్ కలాం యూత్ సభ్యులు పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాలలను అడ్మిషన్ పెంచడం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రొఫెసర్ జయ శంకర్ బడిబాట కార్యక్రమంలో ఉపాధ్యాయులతో పాటు గ్రామంలోని యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి వెంకట్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పోరేట్ పాఠశాలకు మించి ప్రభుత్వ పాఠశాలలో వసతులు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. నిష్ణాతులైన ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలో ఉన్నారని తెలిపారు. దిర్సంపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 8 మంది అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉన్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి యువజన సంఘం సభ్యులు ముందుకు రావడం గొప్ప విషయమని పేర్కొన్నారు. ఏపీజే అబ్దుల్ కలాం యువజన సంఘం నాయకులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ప్రతి గ్రామంలో యువజన సంఘాలు ప్రభుత్వ బడులను ప్రోత్సహించడానికి ఇలాంటి కార్యక్రమాలు చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కేశవులు, గోపాల్, సతీష్ అబ్దుల్ కలాం యూత్ ప్రెసిడెంట్ మహ్మద్ ఇమ్రాన్, ప్రధాన కార్యదర్శి యండీ సోను సోహెల్, ఆరిఫ్, తాహేర్, హుస్సేన్, మోయిజ్, సల్మాన్ పాల్గొన్నారు.

# కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం

- ముందుండి సహాయం చేపట్టిన మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కోస్గి సురేందర్



**మోమిన్ పేట జూన్ 10 (జనంసాక్షి):** ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కోన మొగులయ్య కుటుంబానికి ఆసరాగా ఉంటుందని గ్రామ యువకులు తల కొంత ఆర్థిక సహాయాన్ని సేకరించి వారి కుటుంబానికి పెద్దల సమక్షంలో అందించడం జరిగిందని మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కోసిగి సురేందర్ అన్నారు మోమిన్ పెట మండల పరిధిలోని ఎన్కేపల్లి గ్రామానికి చెందిన కోన మొగులయ్య కుటుంబానికి 37, 700 రూపాయలను గ్రామములో సేకరించి వారి కుటుంబానికి అందజేశారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల అనారోగ్యముతో బాధపడుతూ మృతి చెందిన మొగులయ్య గ్రామంలో పంచాయతీలో ట్రాక్టర్ డ్రైవర్ విధులు నిర్వహించిన మొగులయ్య గ్రామంలో ప్రతి ఇంటినుంచి చెత్త సేకరించడం జరిగింది అని ఏదో ఒకవిధంగా గ్రామంలోని ప్రజలందరికీ ఉపయోగ పడిన మొగులయ్య అనారోగ్యానికి గురి అయి మరణించడం బాధాకరం అని ఆయనకు భార్య ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు అని వారికి ఏ కష్టం వచ్చిన అందరం సహకరిస్తామని అన్నారు. ఈ కార్య క్రమంలో పెంటయ్య రామయ్య కె మనెయ్య ఎల్లయ్య మల్లయ్య నర్సింలు సురేందర్ వినోద్ నర్సింలు శ్రీనివాస్ అనిల్ కిష్టయ్య దుర్గయ్య రవికుమార్ గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# అలియాబాద్ మున్సిపల్ కమీషనర్‌ను శుభాకాంక్షలు తెల్పిన సీపీఎం నాయకులు



**శామీర్ పేట్ జూన్ 10 (జనంసాక్షి):** అలియాబాద్ మున్సిపల్ నూతన కమిషనర్ చంద్రశేఖర్‌ను సిపిఎం పార్టీ నాయకులు కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కొన్ని సమస్యలు కమీషనర్ దృష్టికి తీసుకువెళ్లగా సానుకూలంగా స్పందించినట్లు నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వై ఎల్లయ్య,సి గోపాల్, వెంకటాచారి,ఎం కిష్టప్ప, మజీద్ పూర్ గంగిరెడ్డి, సంఘప, గోవిందస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# మోత్కూర్ ప్రేమరి ఎంపీపీయస్ స్కూల్‌లో ఏకరూప దుస్తుల పంపిణీ



**దోమ జూన్ 10 (జనంసాక్షి):** వికారాబాద్ జిల్లా దోమ మండల పరిధిలో ని మోత్కూర్ ప్రైమరీ స్కూల్లో దుస్తుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కె. పాండు, సీసీ నారాయణ, అధ్యక్షురాలు సుజాత, ఉన్నారు.

# వినూత్నమైన ప్రచారాన్ని ప్రారంభించిన ఫ్రీడమ్

**ఖైరతాబాద్ , జూన్ 10 (జనంసాక్షి) :** భారత దేశంలో వంట నూనెల పరంగా ప్రముఖ బ్రాండ్ అయిన ఫ్రీడమ్ హెల్తీ కుకింగ్ ఆయిల్స్, ప్రేమతో వండిన రుచికరమైన సాంప్రదాయ ఆహారం ద్వారా హృదయా లను అనుసంధానించడంపై దృష్టి సారించే ఒక వినూత్నమైన ప్రచారాన్ని ప్రారంభిం చిందని జెమిని ఎడిబుల్స్, ఫ్యాట్స్ ఇండియా లిమిటెడ్ సేల్స్ అండ్ మార్కెటింగ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ పి.చంద్రశేఖర రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మార్కెటింగ్ జనరల్ మేనేజర్ శ్రీ చేతన్ పింపాలు?టేతో కలసి ఆయన మాట్లాడుతూ ఈ ప్రచారం బ్రాండ్ యొక్క ప్రధాన సందేశం, ఫ్రీడమ్ ఆయిల్ తెలుగు రుచుల ప్రామాణికతను సంరక్షిస్తుందన్నారు. అదే సమయంలో మారుతున్న అభిరుచులను స్వీకరిస్తుందన్నారు. బలమైన కుటుంబ బంధాలను వేడుక జరుపుకుంటుందని అన్నారు. 'రుచి చాలా బాగుంది, ఇది మీ తెలుగు భావోద్వేగాలను రేకెత్తిస్తుంది' అనే ట్యాగ్ లైన్‌లో ఆహారం ద్వారా ఇది ప్రధానంగా వెల్లడిస్తుందని అన్నారు. ఈ ప్రచారం ద్వారా, ఆరోగ్యం, స్వచ్ఛత, భారతీయ ఇళ్లలో ఆహారం తీసుకు వచ్చే భావోద్వేగ బంధం పట్ల దాని నిబద్ధతను ఫ్రీడమ్ హెల్తీ కుకింగ్ ఆయిల్స్ వెల్లడి చేస్తోందన్నారు.

# సిసి రోడ్డు పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్



**ఉప్పల్ జూన్ 10 (జనంసాక్షి):** చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ చిలుకానగర్ న్యూ రాంనగర్ కాలనీలో సుమారు 12 లక్షల వ్యయంతో నిర్వహిస్తున్న సిసి రోడ్డు పనులను జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు డిఈ వెన్నెల గౌడ్, ఏఈ రాధిక, కాలనీ అసోసియేషన్ సభ్యులతో కలిసి సోమవారం పర్యవేక్షించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ కాంట్రాక్టర్ సిసి రోడ్డు నిర్మాణ నాణ్యత తప్పకపాటించే విధంగా అధికారులు పర్యవేక్షించాలన్నారు.

# డబ్బుల విషయంలో భార్య భర్తల మధ్య గొడవ

- చింత చెట్టుకు ఉరివేసుకొని వ్యక్తి మృతి



**బొంరాస్ పేట,జూన్ 10(జనంసాక్షి):** డబ్బుల విషయంలో భార్యాభర్తల మధ్య మనస్పర్ధలు ఏర్పడి భర్త చెట్టుకు ఉరి వేసుకుని మృతి చెందిన సంఘటన మంగళవారం బొంరాస్ పేట గ్రామంలో చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై అబ్దుల్ రావుఫ్ తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన తొగాపురం రవి (40) భార్య తొగాపురం సరిత(26) మధ్య డబ్బుల విషయంలో ఆర్థిక ఇబ్బందుల కారణంగా గొడవ జరిగిందని, ఉదయం నిద్రలేచి ఎప్పటి మాదిరిగానే బయటకు వెళ్లిపోయాడు.కూలీ పని వెళ్లి ఉంటాడని అనుకున్న కుటుంబ సభ్యులు ఇంటికి రాకపోవడంతో పలు చోట్ల వెతికారు.గ్రామ శివారులోని రామచంద్రారెడ్డి పొలం సమీపంలో చెట్టుకు ఉరివేసుకున్నాడని కట్టెల కోసం వెళ్లిన పుట్ట మోహన్ కుటుంబ సభ్యులకు సమాచారం అందించాడు.కుటుంబ సభ్యులు సమాచారం అందించడంతో ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం కోడంగల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు వెల్లడించారు.ఈ విషయమై రవి సోదరుడు శేఖర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు.

# పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బిలకంటి చంద్రశేఖర్ రెడ్డి



**యాచారం, జూన్ 10 (జనంసాక్షి):** పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని యాచారం మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బిలకంటి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు.మంగళవారం ఆయన ఓ ప్రక టనలో మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రాజీవ్‌యువవికాస్ పథకాలను అందిస్తుందని తెలిపారు. వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహించేందుకు రైతు భరోసాను, రైతు బీమాను అందిస్తుందని చెప్పారు. రైతు సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. రాబోయే రోజుల్లో సీఎం రేవంత్ రెడ్డి మరిన్ని సంక్షేమ పథకాలు తీసుకురానున్నారని ఆయన పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అభివృద్ధికి ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి అహర్నిశలు పనిచేస్తున్నారని తెలియజేశారు.

## విద్యాభ్యాసం పయనం ఎటు..?





**హైదరాబాద్ జూన్ 10 (జనంసాక్షి):** నిరుపేద తల్లిదండ్రులు మొదలు అత్యున్నతమైన సంపనుల కుటుంబాల అందరిదీ ఒకే ఆలోచన మా పిలల్లు ఉన్నతమైన చదువులు చదవాలి, అత్యున్నతమైన స్థానాలలో ఉండాలి. వీళ్ళ కోరికలు, ఆలోచనలే కార్పొరేట్ విద్యాసంస్థలకు వరంగా మారింది, తల్లిదండ్రుల ఆలోచనలు, కోరికలు మంచివే కానీ స్తోమత ఎంత అనేది ఆలోచించాలి. ఎదురింటివాళ్ళు ఫలానా గొప్ప స్కూల్లో చేర్చారు, ఫలానా గొప్ప కాలేజీలలో చేర్చారు అనే మాయలో పడి, పిల్లల ఆలోచనలను అర్థం చేసుకోవడం మర్చిపోతున్నారు, చదువు ప్రతి ఒక్కరికి అవసరమే, కానీ చదివే చదువు పిల్లలకు అర్థం అవుతుందా లేదా అనేది కూడా అంటే ముఖ్యం, ర్యాంకులు మోతలు మోగించే కార్పొరేట్ మాయలో పడి విద్యార్థులపై వత్తిడి పెంచుతున్నారు, విద్యార్థి చదవగలడా లేదా అని ఆలోచించడం లేదు, విద్యార్థులను అడగడం లేదు చదవగలవా లేదా అనే విషయాలను, వాళ్ళ ఆలోచనలకూ మించి తల్లిదండ్రులు ఎక్కువగా ఆలోచించడం వలన అనేక సంఘటనలు ఉత్పన్నమవుతున్నాయి. ఉన్నతమైన చదువు అంటే ఉద్యోగమే కాదు, అనేక మార్గాలు ఉన్నాయని పిల్లలకు తెలియజేయకపోవడం ఇటు తల్లిదండ్రులది, అటు విద్యావ్యవస్థ యజమాన్యాలది. చదువు మనిషి విలువని పెంచాలి, కాలానుగుణంగా మారగలగాలి, క్రమశిక్షణను జీవితంలో భాగంగా అలవర్చుకోవాలి. నేటి విద్యావ్యవస్థ చదువు, క్రమశిక్షణ తప్ప మిగితా అన్ని నేర్పించే శిక్షణ కేంద్రాలుగా మారిపోయాయి. విద్యార్థి అంటే డబ్బులు తీసుకొచ్చే యంత్రమే అనే భావన విద్యాసంస్థలు ఆలోచిస్తున్నాయి. పెట్టుబడి పెట్టె యంత్రాలుగా తల్లిదండ్రులు మారిపోతున్నారు, చదువు జీవితానికి బంగారు బాటలు వేసే దారులు, విద్యార్థులు ఆ దారులు తప్ప అన్ని దారులలో పయనిస్తున్నారు, లోపం ఎవ్వరిది ? రేయనక, పగలనక కష్టపడి సంపాదించి డబ్బులు కట్టే తల్లిదండ్రులదా? ఫీజులను నిర్దాక్షణంగా వసూలు చేస్తూ వాళ్లకు తోచిన చదువులు చెప్తున్న విద్యాసంస్థలదా ? కష్టపడి తల్లిదండ్రులు సంపాదించి డబ్బులు కట్టించుకొని చదువును, చదవకుండా తప్పించుకుంటున్నా విద్యార్థులదా? ఎటు వెళ్తుంది విద్యాభ్యాసం.

## ఆర్థిక ఫలితాలను ప్రకటించిన ఆయుష్ ఆర్ట్ అండ్ బులియన్ లిమిటెడ్

**ఖైరతాబాద్ , జూన్ 10 (జనంసాక్షి) :** గతంలో ఎకెఎం క్రియేషన్స్ లిమిటెడ్‌గా పిలువబడే ఆయు ష్ ఆర్ట్ అండ్ బులియన్ లిమిటెడ్ ఈ ఏడాది మార్చి 31 తో ముగిసిన ఆర్థిక సంవత్సరానికి రూ.73.77 కోట్ల ఆదాయాన్ని నమోదు చేసిందని ఆ సంస్థ ప్రతినిధులు మంగళవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.వారు మాట్లాడుతూ కంపెనీ తన ప్రధాన విభాగాలలో బలమైన డిమాండ్, వ్యూహాత్మక వ్యాపార చొరవల కారణంగా ఆదాయం, లాభదాయకతలో గణనీయ మైన వృద్ధిని నమోదు చేసిందన్నారు. ఇది కంపెనీ యొక్క క్రమశిక్షణా ఆర్థిక నిర్వహణ, వృద్ధి వైపు దృష్టి సారించిన విధానాన్ని ప్రతిబింబిస్తుందని అన్నారు.

## మేడిపల్లిలో గ్రంథాలయం ఏర్పాటు చేయాలని వినతి



**యాచారం,జూన్10(జనంసాక్షి):** యాచారం మండలం నక్కర్త మేడిపల్లి గ్రామంలో గ్రంథాలయం ఏర్పాటు చేయాలని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మాల్ రెడ్డి రంగారెడ్డిని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి లిక్కి వెంకట్ రెడ్డి ఎమ్మెల్యేను కోరారు వారు సానుకూలంగా స్పందించి రంగారెడ్డి జిల్లా గ్రంథాలయం చైర్మన్ మధుసూదన్ రెడ్డి కి లెటరు వ్రాశారు. అ లెటరును వెంకట్ రెడ్డి రంగారెడ్డి జిల్లా గ్రంథాలయం చైర్మన్ మధు సూదన్ రెడ్డికి అందజేసి గ్రంథాలయం యువకులకు నిరుద్యో గులకు విద్యార్థులకు, రిటైర్ అయిన ఉద్యోగులకు ఈ యొక్క గ్రంథాల యం చుట్టు పక్క గ్రామాలకు ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ గ్రంథాలయానికి ఖర్చు ఒక కోటి రూపాయలు వరకు ఇవ్వాలని కోరడం జరిగినది దానికి గ్రంథాలయం చైర్మన్ సానుకూలంగా స్పందించి బిల్డింగును సాంక్షన్ చేస్తా నని తెలిపినట్లు వెంకటరెడ్డి తెలిపారు. ఈ సంద్భంగా ఇబ్రహింపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి కి వారు ధన్యవాదాలు తెలిపారు.

## అడవులైన లబ్ధిదారులు అందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు

- నవాబుపేట యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలారి శేఖర్

**నవాబుపేట జూన్ 10 (జనంసాక్షి):** అర్హులైన లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టి తీరుతామని అందులో సందేహం ఏమీ లేదు ఇల్లు లేని ప్రజలందరికీ ఇల్లు అందే వరకు తమ వంతు కృషి చేస్తానని నవాబుపేట మండల కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు తలారి శేఖర్ పేర్కొన్నారు మంగళవారం మండల పరిధిలోని ఆర్కాతల గ్రామంలో నూతనంగా నిర్మించబోయేఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోలీస్ మధుసూదన్ రెడ్డి అనంతరం లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇంటి నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రటరీ ఉమా గ్రామ ప్రత్యేక అధికారి విజయ్ కుమార్ మాజీ సర్పంచ్ వడ్డె రాములు ఉపసర్పంచ్ సంగారెడ్డి గ్రామ పెద్దలు ఇందురు పాటి గోపాల్ రెడ్డి యూత్ కాంగ్రెస్ నవాబుపేట మండల అధ్యక్షుడు తలారి శేఖర్ గ్రామ ఇందిరమ్మ కమిటీ పులుమద్ది రాములు గంజాయి సప్న గ్రామ



కాంగ్రెస్ పార్టీ నాయకులు తలారి దేవయా తలారి మామయ్య మల్లేశం కుమార్ గోపాల్ శంకరయ్య కిష్టయ్య సంజీవులు అంజయ్య పార్టీ నాయకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

- రాష్ట్ర మంత్రివర్గంలో వాకిటి శ్రీహరి ముదిరాజుకు స్థానం కల్పించడంతో ముదిరాజు కులస్తులు హర్షం
- తలకొండపల్లి ముదిరాజ్ సంఘం మాజీ మండల అధ్యక్షులు బోల్ల యాదగిరి ముదిరాజ్

**తలకొండపల్లి జూన్10(జనంసాక్షి):** మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి రాష్ట్రమంత్రి వర్గంలో స్థానం కల్పించడం పట్ల ముదిరాజ్ కులస్థులు సంతోషం వ్యక్తం చేశారు.మంగళవారం రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రంలో బోల్ల యాదగిరి ముదిరాజ్,ముదిరాజ్ పెద్దల సమక్షంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిని మంత్రిని చేయడంతో ముదిరాజ్ సంక్షేమశాఖ అభివృద్ధి చెందుతుందని ఆశభావం వ్యక్తం చేశారు.గత పార్లమెంట్ ఎన్నికల్లో జనాభాలో అధిక శాతం ఉన్న ముదిరాజ్ కులానికి చెందిన వాకిటి శ్రీహరికి మంత్రిని చేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట నెరవేర్చరన్నారు. బిసి, ఎస్సి,ఎస్టీ వర్గాలకు సముచిత స్థానం కల్పిస్తూ ఆయా వర్గాల ఎమ్మెల్యేలను రాష్ట్ర మంత్రి వర్గంలోకి తిసుకోవడం వెనుకబడిన కులాలకు సముచిత స్థానం ఒక్కకాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని మరోసారి నిరూపితం అయిందన్నారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి ధన్యవాదములు తెలిపారు.6 గ్యారెంటీ పథకాల అమలుతో రేవంత్ రెడ్డి పాలనలో అన్నివర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ మిట్టపల్లి అంజయ్య గుప్తా,జాజాల నరేష్ ముదిరాజ్,సప్పిడి మల్లేష్ ముదిరాజ్,ధ్యాసమోని ఆంజనేయులు ముదిరాజ్, సప్పిడి నరసింహ ముదిరాజ్,మైసయ్య,అనుపటి సత్తయ్య,నరేష్,శంకర్,నూకం శేఖర్,ఉప్పనమోని నరసింహ,మల్లేష్, వెంకటేష్, పాల్గొన్నారు.



## అగ్రకుల పెత్తందారులకు కొమ్ము కాస్తూన్న తాండూర్ డీఎస్పీని వెంటనే సస్పెండ్ చెయ్యాలి

**ప్రజా సంఘాల నాయకులపై పెట్టిన అక్రమ కేసులు వెంటనే తొలిగించాలని**

**పరిగి జూన్ 10( జనంసాక్షి):** తాండూర్ మండలం,బెల్కటూర్ గ్రామంలో గత కొన్ని రోజుల క్రిందట దళితుడు పెళ్లి చేసుకుని గ్రామంలో పెండ్లి భరత్ ఊరేగింపు చేస్తున్న సందర్భంలో కొంతమంది అగ్రకుల పెత్తందారులు అడ్డుకొని మా వాడాలో ఊరేగింపు చేస్తారా అని దళితులపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని నిన్న దళిత,ప్రజాసంఘాల ఆధ్వర్యంలో తాడూరు డిఎస్పి కార్యాలయంలోముందు ధర్నా నిర్వహిస్తే, దళితులపై దాడి చేసిన అగ్రకుల పెత్తందారులను అరెస్టు చేయకుండా దళితులకు అండగా ధర్నా చేసిరా దళిత, ప్రజాసంఘాల నాయకులను అరెస్టు చేయడం దుర్మార్గమన్నారు. అందు కని అగ్రకుల పెత్తందార్ల కొమ్ముకాస్తున్న తాండూరు డిఎస్పీని వెంటనే సస్పెండ్ చేయాలని నేడు పరిగిలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. వెంకటయ్య మాట్లాడుతూ. తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గారి సొంత గ్రామం బెల్కటూరు దళితులకు ఆలయ ప్రవేశం లేకపోవడం,దళితులు పెళ్లి చేసుకొని భరత్ ఊరేగింపు నిర్వహించుకునే స్వాతంత్రం, హక్కు దళితులకు లేకపోవడం దుర్మార్గం అన్నరు. ఇప్పటికైనా తక్షణమే ప్రజా సంఘాల నాయకుల పై పెట్టిన అక్రమ కేసులు వెంటనే తొలగించి వెండి భరత్ ఊరేగింపును అడ్డుకున్న అగ్రకుల పెద్దలు వెంటనే అరెస్టు చేయాలని ప్రజా సంఘాలుగా డిమాండ్ చేస్తున్నారు.లేనియెడల జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు ఎండీ హబీబ్, రాంచేంద్రీ, ప్రశాంత్,వెంకటయ్య,పాల్గొన్నారు.



## అల్వాల్ అభివృద్ధికి నిధుల కోసం వినతి



**అల్వాల్, జూన్ 10 (జనంసాక్షి):** అల్వాల్ సర్కిల్‌లో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి మంగళవారం కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్‌ను మర్యాదపూర్వ కంగా కలిశారు. ఈ సందర్భంగా వెంకటాపురం డివిజన్ కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్, బీఆర్ఎస్ నాయకులు, బోరా కమ్యూనిటీ ముస్లిం ప్రతినిధులతో కలిసి ఎమ్మె ల్యే వినతిపత్రం అందజేశారు. హిందూ, ముస్లిం స్మశానవాటికలను అభివృద్ధి చేసి మౌలిక వసతులు కల్పించాలని, అలాగే రాబోయే మొహరం పండుగను దృష్టిలో ఉంచుకొని అవసరమైన ఏర్పాట్లకు నిధులు కేటాయించాలన్నదే ప్రధాన వినతి. జోనల్ కమిషనర్ ఈ ప్రతిపాదనలపై సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

## చింతల్ డివిజన్ బీజేవైఎం అధ్యక్షులుగా ఆదిత్య

**కుత్బుల్లాపూర్ జూన్ 10 (జనంసాక్షి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్ డివిజన్ బీజేవైఎం అధ్యక్షులుగా భగత్ సింగ్ నగర్ కు చెందిన ఆదిత్య కోడి నియమితులయ్యారు.మేడ్చల్ జిల్లా బీజేపీ కన్వీనర్ ఎస్. మల్లారెడ్డి ఆదేశాల మేరకు నియామక పత్రం అందుకున్నారు. డివిజన్ బీజేవైఎం అధ్యక్షులు రాజేష్ చారి బీజేవైఎం అధ్యక్షునిగా ప్రకటించారు. అనంతరం నూతన కమిటిని ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆదిత్య కోడి మాట్లాడుతూ పార్టీలో తాను చేస్తున్న సేవలను గుర్తించి పదవిని కట్ట పెట్టినందుకు ధన్యవాదాలు తెలియజేశారు.పదవి మరింత బాధ్యత పెంచిందని పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు.తనకు ఈ పదవి రావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

# కేంద్రం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

• రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎం. కొమురయ్య



**రాజేంద్రనగర్,జులై10(జనంసాక్షి):** భారత ప్రధాని నరేంద్ర మోడీ 11 సంవత్సరాలు దిగ్విజయంగా పూర్తిచేసుకుని అవినీతి రహిత పాలన అందించిన ఏకైక ప్రధాని నరేంద్ర మోడీ యేనని రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎం. కొమురయ్య పేర్కొన్నారు.మంగళవారం అత్తాపూర్ డివిజన్‌లో కార్యాశాల కార్యక్రమం డివిజన్ అధ్యక్షులు సులిగే వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా కొమురయ్య మాట్లాడుతూ గత 11 సంవత్సరాలుగా మోడీ అవినీతి రహిత పాలన అందిస్తూ దేశానికి మేలు కోరుతూ, అందులో భాగంగా 370 ఆర్టికల్ ఏ గాని రామజన్మభూమి తదితర అసాధారణమైన సాహసోపేతమైన నిర్ణయాలతో దేశంను 50 సంవత్సరాల ముందుకు తీసుకువెళ్లారని అన్నారు. అదేవిధంగా జూన్ 21 రోజున యోగాడేలో అందరం పాల్గొనాలని అదేవిధంగా జూన్ 25న ఎమర్జెన్సీ రోజున జిల్లా ఆఫీసులో కార్యక్రమంలో అందరూ పాల్గొనాలని, అలాగే కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రజలకు చేరేలా నాయకులు కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అత్తాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఎం.సంగీత గౌరీ శంకర్, జిల్లా కౌన్సిల్ నెంబర్ విజయ్ కుమార్, కిరణ్ చారి, ఆర్. జగన్, రాజు మణికంఠ సతీష్ శ్రీకాంత్ చారి, విజయరావత్ అనురాధ సాయి,ఎం.రాము, బాలకృష్ణ అనిల్ ప్రవీణ్ ముకేష్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపల్లిలో ఉన్న భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

• సిపిఎం మండల కమిటీ సభ్యుడు, మాజీ ఉపసర్పంచ్ కావలి జగన్



**యాచారం, జూన్ 10 (జనంసాక్షి):** కొత్తపల్లిలో ఉన్న భూ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సిపిఎం మండల కమిటీ సభ్యుడు, మాజీ ఉపసర్పంచ్ కావలి జగన్ డిమాండ్ చేశారు. మంగళవారం యాచారం మండల పరిధిలోని కొత్తపల్లిలో జరిగిన రెవెన్యూ సదస్సు ద్వారా డిప్యూటీ తాసిల్దార్ కీర్తి సాగర్ కు భూ సమస్యలపై సిపిఎం నాయకులు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ గ్రామంలోని 32, 178,182,222 సర్వే నెంబర్లలో ఉన్న పట్టాదారులకు వెంటనే రైతు భరోసాను వర్తింపజేయాలని కోరారు. ఈ సదస్సు ద్వారా దరఖాస్తు చేసుకున్న ప్రతి రైతు సమస్యను పరిష్కరించాలని తెలిపారు. ఇప్పటికీ వారితో రైతులు మండల ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నారని గుర్తు చేశారు. గత ప్రభుత్వంలో తీసుకొచ్చిన ధరణి ద్వారా రైతులు ఎన్నో అవస్థలు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు దరఖాస్తుల ద్వారా వచ్చిన భూముల సమస్యలను పరిష్కరించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యుడు విప్లవ కుమార్, గ్రామ కార్యదర్శి పోలే శివ, శాఖ సభ్యులు వెంకటేష్, యాదయ్య, గ్రామ పెద్దలు వెంకటయ్య, కృష్ణ, నరసింహ, శ్రీను, శివ, తదితరులు పాల్గొన్నారు.

## హోరాహోరీగా మాన్‌సూన్ రెగట్టా చాంపియన్‌షిప్

**ఖైరతాబాద్, జూన్ 10 (జనంసాక్షి) :** హుస్సేన్ సాగర్ యాటింగ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో తెలంగాణ సెయిలింగ్ అసోసియేషన్, యాట్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ నిర్వహిస్తున్న మాన్ సూన్ రెగట్టా చాంపియన్‌షిప్ పలు విభాగాల్లో తెలంగాణ, తమిళనాడు క్రీడాకారులు మంగళ వారం తమ ఆధిపత్యాన్ని ప్రదర్శించారు. సబ్-జూనియర్ బాలికల విభాగంలో తమిళనాడుకు చెందిన శ్రేయ కృష్ణ అద్భుతమైన ప్రదర్శనతో పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో నిలవగా, తెలం గాణ అమ్మాయి లాహిరి కొమరవెల్లి రెండో స్థానంలో కొనసాగుతోంది. రవి నాయక్ పల్యా మూడో స్థానంలో ఉన్నాడు. బిగినర్స్ లైట్ ఫ్లీట్ ఓవరాల్ చాంపియన్ గ్రేసీ పోటీల్లో పాల్గొంటున్న అత్యంత చిన్న వయస్కులైన సెయిలర్స్(బిగినర్స్ లైట్ ఫ్లీట్) కోసం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐపీఎస్ అధికారి కె.శిల్పవల్లి హాజరై చిన్నారులను ఉత్తేజపరిచారు. యాట్ క్లబ్ మాజీ చాంపియన్, ప్రస్తుతం తెలంగాణ పోలీసు శాఖలో పనిచేస్తున్న మహబూబీ తుంగర, చైనాలో జరిగిన ఆసియా క్రీడల్లో తెలంగాణ ఏకైక సెయిలర్ ప్రీతి కొంగర పాల్గొన్నారు.

## సమస్యల పై డిప్యూటీ కమీషనర్‌తో సమావేశమైన కార్పొరేటర్



**హయత్ నగర్, జూన్ 10 (జనంసాక్షి):** హయత్ నగర్ డివిజన్ కార్పొ రేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి డివిజన్ లోని వివిధ కాలనీల సమస్య లపై హయత్ నగర్ సర్కిల్ డిప్యూటీ కమీషనర్ తిప్పర్తి యాదయ్యతో వారి కార్యాలయంలో సమావేశమైయ్యారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ హయత్ నగర్ డివి జన్‌లోని ప్రధాన సమస్యలైన శానిటేషన్, వీధి దీపాలు, ఇంటి పన్ను వివిధ అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో బీజేపీ డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీను, బీజేపీ సీనియర్ నాయకులు సురేష్, అధ్యక్షులు కమలనగర్ ప్రధాన కార్యదర్శి పాల్గొన్నారు.

### శాంతియుతంగా నిరసన తెలుపుతుంటే

## అక్రమంగా అరెస్టులు చేయడం దారుణం

• సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు బుస్స చంద్రయ్య



**బొంరాస్ పేట,దుద్యాల, జూన్ 10(జనంసాక్షి):** బెల్కటూర్ గ్రామంలో దళితులపై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలని తాండూరు డిఎస్పీ కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న వికారాబాద్ జిల్లా సిఐటియు అధ్యక్షుడు శ్రీనివాస్‌తో పాటు ప్రజాసంఘాల నాయకులను అక్రమంగా అరెస్టు చేసి అగ్రకులాల పెత్తందారులకు కొమ్ముకాస్తున్న తాండూరు డిఎస్పి పైన చర్యలు తీసుకోవాలని మంగళవారం దుద్యాల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వికారాబాద్ జిల్లా సిఐటియు ఉపాధ్యక్షుడు బుస్స చంద్రయ్య అన్నారు.దళితులపై దాడి చేసిన నిందితులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు వెంకటేష్, తదితరులు ఉన్నారు.

## అనుమానంతో భార్యను హత్య చేసిన భర్త

**హైదరాబాద్ జూన్ 10 (జనంసాక్షి):** వివాహేతర సంబంధం పెట్టుకుందన్న అపనమ్మకంతో భర్త దాసు భార్యను చున్నీతో ఉరేసి హత్య చేశాడు. సరూర్ నగర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. సరూర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధి లింగోజిగూడ డివిజన్ భాగ్యనగర్ కాలనీలో ఉండే ఆంధ్రప్రదేశ్ తూర్పుగోదావరి జిల్లా కొమ్మనపల్లి గ్రామానికి చెందిన మరియ దాసు(35), సరూర్ నగర్ భాగ్యనగర్ కాలనీకి చెందిన తకాడ అమ్ములుకు 2013లో వివాహం జరిగింది. అప్పటినుంచి సరూర్ నగర్ పరిధిలోని భాగ్యనగర్ కాలనీలోనే నివాసం ఉంటున్నారు. వీరికి ఇద్దరు పిల్లలు పాప మహి అశ్విని ఈ దంపతులిద్దరూ కొన్నాళ్ల వరకు బాగానే ఉన్నారు. ఏమైందో తెలియదు కానీ.. గత కొంతకాలం నుంచి ఒకరిపై ఒకరు నమ్మకం కోల్పోయి అనుమానించుకోవడం ప్రారంభించారు.

### ప్రభుత్వ పాఠశాలలో

## ముద్దు ప్రైవేటు పాఠశాలలు దండగ


• మండల విద్యాధికారి మల్లేశం



**మోమిన్ పేట జూన్ 10 (జనంసాక్షి):** ప్రభుత్వ పాఠశాలలో అనేక వసతులు కల్పిస్తున్నందున నేటి సమాజంలో ప్రభుత్వ పాఠశాలలో ముద్దు ప్రైవేటు పాఠశాలలపై మోజు వద్దు అనే నినాదంతో మండల విద్యాధికారి మల్లేశం ఆధ్వర్యంలో దుర్గం చెరువు గ్రామంలోబడి బాట కార్యక్రమంలో నిర్వహించారు భాగంగా దుర్గం చెరువులో అమ్మ ఒడి అంగన్వాడీ బడిబాట కార్యక్రమంలో టీచర్స్ రాములమ్మ మరియు మంగమ్మ అలాగే ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు డోర్‌టు డోర్ విజిటింగ్ కార్యక్రమం నిర్వహించడంజరిగింది.ఈ కార్యక్రమంలో చాల ఉన్నత పాఠశాల ఉపాధ్యాయు బృందం మరియు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయు బృందం పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయ వంతం చేయడం జరిగింది. స్థానిక మాజీ ప్రజా ప్రతినిధులు వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## పెంచిన బస్సు పాస్ చార్జీలు వెంటనే తగ్గించాలి

• సిపిఎం పార్టీ జి.శ్రీనివాసులు



**కాప్రా, జూన్ 10 (జనంసాక్షి) :** బస్ పాస్ చార్జీలను 20 శాతం పెంచుతూ తెలంగాణ ఆర్టీసీ తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించి బస్సుపాస్ చార్జీలన్ని యధావిధిగా కొనసాగించాలని సిపిఎం పార్టీ కాప్రా కార్యదర్శి జి. శ్రీనివాసులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ బస్సు చార్జీలను 20 శాతం పెంచుతూ పేద మధ్య తరగతి ప్రజల పైన ఆర్థిక భారం మోపుతోందని అన్నారు . దీనివలన హైదరాబాదు నగర పరిధిలో ఒక్కొక్కరికి నెలకు 200 నుండి 300 రూపాయలు ఆర్థిక భారం పడుతుందని అన్నారు. దీనితో ప్రజలు ప్రజా రవాణాకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడుతోంది స్కూల్‌అని అన్నారు . విద్యార్థుల పైన భారం పడుతుంది అన్నారు దీనితో .పేద మధ్యతరగతి స్కూల్ విద్యార్థుల పైన భారం పడుతుంది అన్నారు. ఎన్నికలలో రాజకీయ లబ్ధి కోసం మహాలక్ష్మి ఉచిత బస్సు సౌకర్యం అరకొర బస్సులతో ఏర్పాటుచేసి ఆ భారాన్ని ఇప్పుడు బస్సు పాసుల పైన సమకూర్చుకోవడం దారుణమని అన్నారు .కావున అసంబంధంగా పెంచిన బస్సు పాసు చార్జీలను వెంటనే ఉపసంహరించాలని పెద్ద ఎత్తున ఆందోళనలను చేపడతామని అన్నారు.

### బొంరాస్ పేట,దుద్యాల మండలాల్లో

## ముమ్మరంగా కొనసాగుతున్న బడిబాట కార్యక్రమం



**బొంరాస్ పేట,దుద్యాల,జూన్ 10(జనంసాక్షి):** ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం బొంరాస్ పేట,దుద్యాల మండలాల్లో ముమ్మరంగా కొనసాగుతోంది.మంగళవారం బడిబాటలో భాగంగా బొంరాస్ పేట జడ్పీ హెచ్ఎస్ పాఠశాల ఉపాధ్యాయులు బాకారం మల్లయ్య,బాకారం చంద్ర శేఖర్,పి. అనిల్ కుమార్,స్రవంతి, నమ్యా మండల పరిధిలోని మహం తిపూర్ గ్రామంలో మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.దుద్యాల మండలం జీడిగడ్డ తండాలో జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఉపాధ్యాయులు రవీందర్ గౌడ్,మల్లప్ప, సుధాకర్ రావు,ముకుంద రెడ్డి,మాధవి బడిబాటలో పాల్గొన్నారు.బడి ఈడు పిల్లలు ప్రభుత్వ బడుల్లో చేరి తమ బంగారు భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని,మంచి భవిష్యత్తుతో నైపుణ్యవంతులుగా తయారు కావాలంటే ప్రభుత్వ బడులలోనే సాధ్యమవుతుందన్నారు.



**రాజేంద్రనగర్,జూన్10(జనంసాక్షి):** రాజేంద్రనగర్ బిజెపి అసెంబ్లీ కన్వీనర్ పి.మల్లేష్ యాదవ్ ను ఆయన నివాసంలో కలిసిన బిజెపి నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వై. శ్రీధర్, జిల్లా కార్యదర్శి ఎం కొమురయ్య, చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ ఎన్. మల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.